తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఎల్ ఐసీ ఊపిరి తీసేస్తారా..?

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి)లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ)లకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వజూపుతుంది. ఇదే జరిగితే, సంస్థ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) లో విదేశీ పెట్టుబడిదారులు కూడా పాల్గొనే వీలు కలుగుతుంది. ఎల్ఐసిలో ఎఫ్‌డిఐ అనుమతికి సంబంధించిన ప్రతిపాదనపై ఆర్థిక సేవల విభాగం, పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపమ్) గతంలో చర్చలు కూడా జరిపాయి. ఎల్ఐసిలో ఎక్కువ వాటాను ఒకటే విదేశీ పెట్టుబడి సంస్థ కొనుగోలు చేసేలా వీలు కల్పించడమే ఈ చర్చల సారాంశం.ఇప్పటికే దేశీయ బీమా రంగంలో 74 శాతం వరకు ఎఫ్‌డిఐకి నేరుగా అనుమతి ఉంది. కానీ ఈ నిబంధన ఎల్ఐసికి వర్తించదు. ఎందుకంటే ప్రజల చిన్న మొత్తాల పొదుపును ప్రీమియంల రూపంలో సమీకరించి, తద్వారా దేశ సర్వతోముఖాభివద్ధికి తోడ్పడే లక్ష్యంతో ఎల్ఐసిని పార్లమెంటు చట్టం ద్వారా 1956లో ఏర్పరిచారు కాబట్టి. అలాంటి ఎల్ఐసిలోకి ఎఫ్‌డిఐలను అనుమతిస్తే అతి పెద్ద విదేశీ పెన్షన్ ఫండ్‌లు, బీమా సంస్థలు దేశంలోనే అతి పెద్ద ఐపిఒగా భావిస్తున్న ఎల్ఐసి పబ్లిక్ ఇష్యూలో పాల్గొనే వీలుంటుంది.ఇది దేశ ప్రజలకు ప్రమాదకరమైనప్పటికీ బీమా రంగ ప్రభుత్వ దిగ్గజం ఎల్ఐసిలో వాటాలను విక్రయించడానికే వాణిజ్యం, పరిశ్రమల శాఖ ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) విధానాల సవరణకు నడుం బిగించింది. బీమా రంగానికి చెందిన ప్రస్తుత విధానాలు ఎల్ఐసి డిజిన్వెస్ట్‌మెంట్‌కు అనుమతించవని, దీంతో మార్గదర్శకాలను సవరించాల్సిందేనని, వెరసి ఎఫ్‌డిఐ విధానాలు మరింత సరళీకరించి వీలైనంత త్వరగా సవరించిన విధానాలను ప్రకటిస్తామని పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డిపిఐఐటి) కార్యదర్శి అనురాగ్ జైన్ ప్రకటించారు.ఎల్ఐసి ప్రత్యేక చట్టంలో విదేశీ పెట్టుబడులకు అవకాశం లేదు కాబట్టే ఐపిఒను పూర్తి చేసి దాని ద్వారా నిధుల సేకరణతో ఎల్ఐసిలో వాటాలు ఉపసంహరించుకోవాలనేదే కేంద్రం ఎత్తుగడ. అందుకోసమే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొచ్చే ప్రక్రియను మొదలు పెడుతున్నాయి. ప్రస్తుతం ఎల్ఐసి చట్టం ప్రకారం దేశీయ ఇన్వెస్టర్లు మాత్రమే ఆ సంస్థలో వాటాల కొనుగోలుకు నిబంధనలు పర్మిట్ చేస్తున్నాయి. బీమా రంగంలో 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లకు అనుమతులు ఉన్నా ఎల్ఐసికి ఈ నిబంధనలు వర్తించవు గాబట్టి ఇన్వెస్టర్లను అనుమతించడానికే ఎల్ఐసి చట్టానికి సవరణలు తీసుకొస్తున్నారు. ఇలా ఎల్ఐసి చట్టాన్ని సరళతరం చేస్తే విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టొచ్చు. ప్రస్తుతం ఉన్న ఎఫ్‌డిఐ పాలసీ ప్రకారం దేశీయ బీమా రంగంలో నేరుగా 74 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతిస్తారు.అయితే ప్రత్యేక చట్టం కింద ఎల్ఐసి ఉన్నందున ఈ నిబంధనలు దానికి వర్తించవు. ఈ నేపథ్యంలోనే దేశ చరిత్రలోనే అతి పెద్దది కానున్న ఎల్ఐసి ఐపిఒ ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వ శాఖలు చురుగ్గా చర్యలు చేపట్టి జయప్రదంగా ఎల్ఐసి ఐపిఒ ముగియడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎల్ఐసిని లిస్టింగ్ చేసే ప్రక్రియలో భాగంగా ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న దీపంకు సలహాదారులుగా డెలాయిట్ కంపెనీ, ఎస్‌బిఐ కాప్స్ కంపెనీలను నియమించింది. ఎల్ఐసి నిజ విలువ మదింపు చేయడానికంటూ మిల్లిమాన్ కంపెనీని కూడా నియమించింది. అంతిమంగా ఎల్ఐసిలో వాటాలు అమ్మి ఆర్థిక లోటును పూడ్చుకునే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. అయితే ఇక్కడ మనం ఆలోచించాల్సిన విషయమేమంటే మన దేశ బీమా రంగంలో ఎఫ్‌డిఐ పరిమితిని పెంచాల్సిన అవసరం ఏమాత్రం లేదు. ఎందుకంటే ఐఆర్‌డిఎ చట్టం–1999 ద్వారా బీమా రంగంలో 26 శాతం విదేశీ ఈక్విటీని అనుమతించారు. తదనంతరం ఎఫ్‌డిఐ పరిమితిని 2015 సంవత్సరంలో 26 శాతం నుంచి 49 శాతానికి పెంచారు. ఇప్పుడు ఈ పరిమితిని 49 నుండి 74 శాతానికి పెంచి బీమా సంస్థలలో కూడా విదేశీ యాజమాన్యాన్ని అనుమతించాలనేదే కేంద్ర ప్రభుత్వ నాటకం.మన దేశ బీమా రంగంలోకి ప్రవేశించిన పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల విస్తరణ కోసం దేశం వెలుపల భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. కొన్ని కార్పొరేట్ బీమా సంస్థలు ఇప్పటికే స్టాక్ మార్కెట్లలో లిస్ట్ అయ్యి, మార్కెట్ల ద్వారా మూలధనాన్ని సమీకరించే స్థితిలోనే ఉన్నాయి. కనుక దేశీయ బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల అవసరమే లేదు. ఒకవేళ బీమా రంగంలోకి విదేశీ పెట్టుబడులను ఎక్కువగా అనుమతిస్తే అవి దేశీయ పొదుపుపై పట్టు, నియంత్రణ సాధిస్తాయి. గతంలో ప్రపంచ వ్యాప్త అనుభవాలను బట్టి చూస్తే విదేశీ పెట్టుబడులు, దేశీయ పొదుపుకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కాదని నిరూపితమైంది. ఇప్పటికే 49 శాతం పరిమితితో ఉండాల్సిన విదేశీ పెట్టుబడులు జీవిత బీమాలో 35.36 శాతం, సాధారణ బీమాలో 23.66 శాతంగా మాత్రమే ఉన్నాయి.అందువల్ల బీమా పరిశ్రమలో విదేశీ పెట్టుబడులను 49 శాతం నుంచి 74 శాతానికి పెంచడానికి ఎటువంటి హేతుబద్ధత లేదు. గత ఇరవై సంవత్సరాల కాలంలో ఇప్పటి దాకా ఎఫ్‌డిఐ ల ద్వారా దేశ బీమా రంగంలోకి వచ్చిన రూ. 10 వేల కోట్ల పెట్టుబడులలో అధిక భాగం స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడానికే ఉపయోగించారు తప్ప దేశంలో మౌలిక వసతుల కల్పన కోసం ఏ మాత్రమూ ఉపయోగపడలేదు. ఇప్పటి వరకూ లిస్టింగ్ అయిన ప్రైవేటు బీమా కంపెనీల బ్యాలెన్స్ షీట్లు చూస్తే, దేశ నిర్మాణం, మౌలిక వనరుల ప్రయోజనాల కోసం అవి పెట్టిన పెట్టుబడులు నామమాత్రమే అని అర్థం అవుతుంది. కాబట్టి బీమా రంగంలో ఎఫ్‌డిఐలను పెంచడం, విదేశీ యాజమాన్యాన్ని అనుమతించడం లాంటి నిర్ణయాలన్నీ భారతదేశంలోని ప్రజల విలువైన పొదుపును విదేశీ శక్తుల చేతికి అప్పగించడమే అవుతుంది. ఇక్కడ మరో ప్రమాదకరమేంటంటే ఎల్ఐసిలో వాటాల అమ్మకం పేరుతో ప్రభుత్వ పెట్టుబడుల్ని ఉపసంహరించడమంటే అది ప్రైవేటీకరణ దిశగా వేస్తున్న తొలి అడుగే.ప్రజల సొమ్ము ప్రజల సంక్షేమానికే అనే లక్ష్యంతో నాటి నుండి నేటి వరకు విజయవంతంగా ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న ఎల్ఐసి ఒక పారదర్శక సంస్థ. ఇది ప్రతి నెలా రెగ్యులేటర్ ఐఆర్‌డిఎ కి తన పని తీరు నివేదికలను సమర్పించి పార్లమెంట్ పరిశీలనకు తన జమ, ఖర్చులు, ఎకౌంట్ పుస్తకాలను పెడుతుంది. మరి ఇంత పారదర్శకంగా ఈ సంస్థ పని చేస్తున్నప్పుడు ఇంకేం పారదర్శకత కావాలి? భారత ఆర్థిక వ్యవస్థలో ప్రతి సంవత్సరం రూ. 3.5 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్లు వరకు నిధులను పెట్టుబడులుగా పెట్టగల ఎల్ఐసి సంస్థకు నిధుల కోసం మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేదు. ఎల్ఐసిలో వాటాలను అమ్మే అవసరం లేకుండానే, ఆ లక్ష్యాన్ని మించి మరీ నిధులు సమకూరే అవకాశం ఉంది.

# పోలీసులే అడ్డంకులు సృష్టిస్తున్నారు

**– బిసి నాయకులు వట్టే జానయ్య ను పరామర్శించడం తప్పా...?**
**– కొవ్వూరు రంజిత్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్ఎస్పి**







నల్గొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): జిల్లాలోని నకిరేకల్ సెంటర్ సూర్యాపేటకు వట్టే జానయ్య తల్లిని పరామర్శించడానికి వెళ్తున్న తమను పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన తెలిపారు. సూర్యాపేట కాశ్మీర్ కాదని మేము ఉగ్రవాదులము కాదని ఆయన అన్నారు. బీఎస్పీ పార్టీని చూసి మంత్రి జగదీశ్ రెడ్డి భయపడుతున్నాడని ఒట్టే జానయ్య విషయంపై వాస్తవాలు మాట్లాడుకోవడానికి చర్చకు సిద్ధంగా ఉన్నానని ఎక్కడకి రమ్మంటే అక్కడికి వచ్చి చర్చిస్తామని ఆయన సవాలు విసిరారు. రాష్ట్రంలో ఎవరు అణచివేతకు గురైన బీఎస్పీ పార్టీ తరఫున పోరాడుతామని ఆయన అన్నారు. ఒట్టే జానయ్య కు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. రాజకీయ నాయకులు కార్యకర్తలను వాడుకొని అవసరం తీరాక వదిలేస్తారని వారిపై తప్పుడు ఆరోపణలు చేస్తారని ఆయన తెలిపారు. ఆత్మగౌరవం చంపుకొని పనిచేయాల్సిన అవసరం లేదని బహుజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తామని ఆయన అన్నారు.

ఐటిపాముల గ్రామంలో ఇటీవల మరణించిన బీఎస్పీ పార్టీ నాయకుడు కొవ్వూరి రంజిత్ కుటుంబ సభ్యులను పరామర్శించి జిల్లా కమిటీ నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

రంజిత్ మృతి చెందిన నాటి నుండి అతని సమాధి పూర్తయ్యే నాటి వరకు నకిరేకల్ బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని తన సొంత ఖర్చులతో కార్యక్రమాలు నిర్వహించినట్టు రంజిత్ కుటుంబ సభ్యులు తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని మేడి ప్రియదర్శిని అన్నారు.

సూర్యాపేటకు వెళుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కార్యకర్తలను వారి వాహనాలను కేతపల్లి నకిరేకల్ పోలీసులు అడ్డుకున్నారని ప్రియదర్శిని తెలిపారు. ఎంతమంది పోలీసులతో మమ్ములను నిర్బంధించిన బీఎస్పీ పార్టీ ముందుకెళ్తుందని వారు చెప్పారు.

# తుర్కపల్లి మండల మేరు కుల అధ్యక్షుడిగా ఆదిమూలం సురేష్



తుర్కపల్లి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): మండల మేరు సంఘం అధ్యక్షుడిగా ఆదిమూలం సురేష్ ని, జిల్లా ఉపాధ్యక్షుడిగా మంతపురి నరేష్, జిల్లా సలహదారుడు ఆదిమూలం వీరస్వామిని ఏకగ్రీవంగా తుర్కపల్లి మండల మేరు కుల సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొట్టురు రాజప్ప, కొత్త భాస్కర్, మొలుగురి నర్సింహ, కటారం భాస్కర్, హాజరయ్యారు. వీరి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల మేరు సంఘ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శి కీర్తి నరసింహులు, కోశాధికారి ఆదిమూలం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు మంతపురి జనయ్య, ఉపాధ్యక్షులు ఆదిమూలం రాంచంద్రం, కీర్తి సందీప్, కీర్తి నగేష్, కార్యదర్శిలు ఆదిమూలం వెంకటేశం, మంతపురి హరీష్, కీర్తి రమేష్, మంతపురి వెంకటేశం, ఢీకొండ హెమేష్, సహాయ కార్యదర్శి ఢీకొండ శ్రీనివాస్, గౌరవ సలహదారులు కీర్తి నర్సింగరావు, కీర్తి వెంకట స్వామి, గట్ల నాగభూషణం, మంతపురి గిరీష్, ఈ కార్యక్రమంలో ఢీకొండ నర్సింహులు, కీర్తి కృష్ణ, ఆదిమూలం రాజేష్, రాపర్తి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతితంగా నిర్వహించాలి

**– ఎసిపి వెంకట్ రెడ్డి**



భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): ఈ నెల 18 న చవితి 27న నిమజ్జనం గురించి ఉత్సవ సమితి అధ్యక్షులు పట్నం కపిల్ అధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ వారు నిర్వహించిన సమీక్ష సమావేశానికి వివిధ శాఖల అధికారులు ఉత్సవ సమితి సభ్యులు మండపాల నిర్వాహకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను యువకులు ప్రజలు భక్తిశ్రద్ధలతో పోలీసు వారికి సహకరిస్తూ సమయపాలన పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో హిందువుల్లో ఐక్యత చైతన్యం గురించి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని, సెప్టెంబర్ 18 వినాయక చవితి సెప్టెంబర్ 27న నిమజ్జనం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ సిఐ సుదీర్ చంద్ర, అర్జునయ్య, ఇరిగేషన్ రగవెందర్, అర్ అండ్ బి నరేష్, మున్సిపల్ ప్రసాద్, విద్యుత్ అధికారులు అనంతరెడ్డి, వివిధ శాఖ అధికారులు, భువనగిరి గణేశ సమితి సభ్యులు ఆకుల మహేందర్, రాళ్ల బండి కృష్ణ చారి, కనుకుంట్ల రమేష్, కాట్కమోజు ఉషా కిరణ్, శ్రీ శ్రీనివాస్, గీస కొండల్, గొల్లల శ్రీనివాస్, కొంచెం రాజు, నామోజు రాజు చారి, ఈసా ఆనంద్, శ్రీశైలం, సంతోష్, మల్లేష్, వెంకటేష్, వివిధ పంటపాలెం నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు

***– మారు బోనం సమర్పించిన మాజి సర్పంచ్ చిన్నోల పద్మజ జాంగీర్***



యాచారం, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, మాల్ గ్రామం లో ముత్యాలమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజ జాంగీర్ అమ్మ వారికి మారు బోనం సమర్పించారు.

ఈ యొక్క బోనాల వేడుకలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ చిన్నోల పద్మజ జాంగీర్ మాట్లాడుతూ పాడిపంటలు సస్యశ్యామలంగా ఉండాలని, వర్షాలు బాగా కురవాలని, రైతులు పండించే పంటలలో అధిక దిగుబడి రావాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో డాక్టర్ ఉక్కుల అశోక్, డాక్టర్ చిన్నోల రవి, చిన్నోల శ్రీశైలం, చిన్నోల శ్రీకాంత్, దేరంగుల గణేష్, దేరంగుల జంగయ్య, కల్లూరి గోపి, గుడుగుంట్ల వెంకటేష్, గ్రామ యువకులు, పెద్దలు, తధితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయునికి సన్మానం

రాజాపేట, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవం
సందర్భంగా రాజపేట ఆర్యవైశ్య ముద్దుబిడ్డ రిటైర్డ్ హెడ్మాస్టర్ ఇమ్మడి వెంకటేశంని యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్ కుమార్,
మండల గ్రామ ఆర్యవైశ్య నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



చిన్నంబావి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ. రమాదేవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## 14 స్థానాల్లోనూ బీఆర్ఎస్ గెలుస్తుంది
## -ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి



కొల్లాపూర్, : ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. 'ఈడ గెలవలేనోళ్లు జిల్లా గురించి, రాష్ట్రం గురించి మాట్లాడుతున్నారు, ముందు చేతనైతే నాతో చూసుకోవాలి, 14 సీట్లలో కాదు ముందు కొల్లాపూర్‌లో చూద్దాం' అంటూ జూపల్లినుద్దేశించి సవాల్ విసిరారు. దమ్ము, ధైర్యం ఉంటే కొల్లాపూర్ అభివృద్ధి, అన్ని విషయాలపై చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డులో ఉన్న జైభీం కాలనీలో 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పార్కు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూపల్లి తన శక్తిని తాను ఎక్కువగా ఊహించుకుంటున్నారని విమర్శించారు. ఆధారాలు లేని మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. జూపల్లి మాట్లాడిన ప్రతి మాటకూ చట్ట ప్రకారం మూల్యం చెల్లించకోకతప్పదని హెచ్చరించారు. ఆయన ఏనాడూ కొల్లాపూర్ అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని, తాను చేసిన అభివృద్ధి చూసి తట్టుకోలేకే ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తనపై అవాకులుచవాకులు పేలుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. కొల్లాపూర్ మునిసిపాలిటీని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నామని, పెరుగుతున్న జనాభాకనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కృష్ణానదిపై వంతెన, జాతీయ రహదారి సాధించామని, కొల్లాపూర్‌లో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించామని ఆయన పేర్కొన్నారు.

## యాదగిరిగుట్టలో 43 డిగ్రీలు... అల్లాడిన భక్తులు



నల్లగొండ, యాదాద్రి : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. యాదగిరిగుట్టలో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా నృసింహుడి దర్శనానికి వచ్చిన భక్తులు ఎండవేడిమికి తాళలేక అల్లాడారు. మే నెలలో నమోదయ్యే ఉష్ణోగ్రతలు ఏప్రిల్ రెండోవారంలోనే తీవ్రరూపం దాల్చటంతో ప్రజలు మండుతోన్న ఎండలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.జిల్లాలోని యాదగిరిగుట్టలో అత్యధికంగా 43డిగ్రీలు, అత్యల్పంగా తుర్కపల్లిలో 37.7 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌లో అత్యధికంగా 44 డిగ్రీల సెంటీగ్రేడ్ నమోదుకాగా అత్యల్పంగా మద్దిరాల 38.04, నల్లగొండ జిల్లా కట్టంగూరులో అత్యధికంగా 44.7 డిగ్రీలు, చింతపల్లిలో 37.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగార్జున సాగర్‌లో 40 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదుకాగా, హిల్‌కాలనీలో చర్క యాదగిరి తన ఇంటి ముందు కూర్చోవడానికి వేసుకున్న నాపరాయి మూడు ముక్కలైంది. మండుతోన్న ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు పలు రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఎండతీవ్రత కారణంగా ప్రజలు ఇంటినుంచి బయటకు రావడం లేదు. పిల్లలు, పెద్దలు ఈత కొడుతూ సందడి చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో 39డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఆకాశంలో ఉరుములు, మెరుపులు రావడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. చౌటుప్పల్ మార్కెట్‌కు తీసుకువచ్చిన ధాన్యం రాశులపై పట్టాలు కప్పారు. వర్షం పడకపోవటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిరుపయోగంగా స్త్రీశక్తి భవనం..!



చిన్నకోడూరు, : ఐకేపీ, ఉపాధిహామీ సిబ్బంది సౌలభ్యం కోసం ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చుచేసి స్త్రీశక్తి భవనాన్ని నిర్మించింది. సంబంధిత అధికారులు భవనాన్ని వినియోగంలోకి తీసుకురాకపోవడంతో నిరుపయోగంగా మారింది. చిన్నకోడూరు మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకం నిధులు రూ.25 లక్షలతో స్త్రీశక్తి భవనాన్ని నిర్మించారు. 2013 సెప్టెంబరు 2న భవనాన్ని ప్రారంభించారు. భవనాన్ని ప్రారంభించి యేండ్లు గడుస్తున్నా వినియోగంలోకి తేకపోవడంతో, భవనం చుట్టూ పిచ్చి మొక్కలు, గడ్డి పొదలు ఏపుగా పెరిగి చెత్తాచెదారంతో దర్శనమిస్తుంది. కాగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎరువుల బస్తాలను నిల్వ చేయడానికి భవనాన్ని వినియోగిస్తున్నారు.


# గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి



పెబ్బేరు, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బాలీశ్వరి అన్నారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని అంగన్ వాడీ కేంద్రం -3లో మంగళవారం'పోషణ్ మాసం' నిర్వహించారు. ఈ సందర్భంగా 5 సంవత్సరంలోపు పిల్లల బరువు ఎత్తు తీసి వారి స్థాయిలు తల్లులకు గ్రోత్ కార్డు గురించి తల్లులకు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పోషక విలువలు ఉండే ఆకు కూరలు, పండ్లు తదితర వాటిని ప్రదర్శించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బుసిరెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు ఉమామహేశ్వరి, వెంకటేశ్వరమ్మ, రాధమ్మ, తల్లులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**– పిఏసిఏస్ చైర్మన్ మల్లేష్ గౌడ్**



ఆలేరు,సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): రైతులు దీర్ఘకాలిక రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఏస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆలేరు పిఏసిఏస్ కార్యాలయంలో దూడల అహల్యకు మూడు లక్షలు కావటి బక్కయ్య కు రూ.800000/- సొంతం రాజుకు 8 లక్షలు, గేదపాక సుధాకర్ కు ఐదు లక్షల, శ్రీపతి మంజులకు ఎనిమిది లక్షల విలువగల దీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట రుణాలుమాఫీ అయిన రైతులు కొత్త రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ డైరెక్టర్లు కట్టెగొమ్ముల విద్యాసాగర్ రెడ్డి, ఆరె మల్లేష్ గౌడ్, దారెడ్డి శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జూకంటి శంకర్, జూకంటి అనిల్, రైతులు పాల్గొన్నారు.

# కందాళ ఫౌండేషన్ ద్వారా ప్లేట్లు గ్లాసులు పంపిణీ

**– మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం**

**– అందించిన ఎమ్మెల్యే సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి**





కూసుమంచి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం రాజుపేట, జీళ్ళచెర్వు, చేగొమ్మ, ముత్యాలగూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ, కూతురు దీప్తి సందర్శించి విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కొరకు కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్-గ్లాస్ స్వయంగా ప్రతి ఒక్క విద్యార్థికి అందించారు.

అలాగే ఇటీవల మండల పరిధిలో మృతి చెందిన రాజుపేటలో బైరిశెట్టి ముత్తయ్య జీళ్ళచెర్వు ఐతగాని సైదులు, కత్తి కొరివి వీరయ్య, గోపి శివ, రమణయ్య, సైదులు, ఈశ్వరమ్, రాములమ్మ, కన్నయ్య చిత్ర పట్టాలకు పూలువేసి,

వారి కుటుంబాలను పరామర్శించి, ఈ 9 కుటుంబాల సభ్యులకు 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, కందాళ సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ అలీ, కూసుమంచి సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, చాట్ల పరశురామ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి తుమ్మల అనుచరులకు ఆహ్వానం







కూసుమంచి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులను కాంగ్రెస్ నాయకులు పార్టీలోకి ఆహ్వానించారు.

ఇటీవలే ఖమ్మం జిల్లాలో జరుగుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిమాను లను కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించేందుకు కూసుమంచి మండల కేంద్రంలోని జొన్నలగడ్డ రవికుమార్ నివాసంకు చేరుకొని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టె గురవయ్య, కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు అభిమానులను ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టె గురవయ్య, బానోత్ వినోద, ఎండీ ఖలీమ్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, రామ సహాయం వెంకటరెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ జొన్నలగడ్డ రవికుమార్,

కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, మాజీ నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వాడిత్య సెట్రామ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండా దామోదర రెడ్డి, బారి వీరభద్రం, అర్వపల్లి మల్లికార్జున్, కొండా శ్రీనివాస రావు, మల్లిడి వరుణ్ చౌదరి, అర్వపల్లి జనర్ధన్ గౌడ్, తాంగేళ్ల చంద్రయ్య, అర్వపల్లి సతీష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం

**– ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**



కూసుమంచి, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కామెంట్స్ పాలేరు నియోజకవర్గంలోని రూరల్ మండలం మున్నేరు ప్రాంత ప్రజల ఇబ్బందులు గమనించి ముఖ్యమంత్రి కేసీఆర్ రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం 350 కోట్లు కేటాయించారని తెలిపారు. ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే గత ఆరు నెలల కాలంలో 300 కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల, 25 కోట్లతో నర్సింగ్ కళాశాల, 20 కోట్లతో ఫిషరీస్ కళాశాల కోసం నిధులు మంజూరు చేశారని అన్నారు. అలాగే 150 కోట్ల రూపాయల తో ఆర్ అండ్ బి పనులు 200 కోట్లు అత్యవసర రోడ్ల కోసం కేటాయించారు అని, ఇప్పుడు ఇచ్చిన నిధులతో నియోజకవర్గం లోని సీసీ రోడ్లతో పాటు ఇతర రహదారులు దాదాపు పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

పాలేరు నియోజకవర్గానికి ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి పాలేరు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– పెబ్బేరు మండల తహసీల్దార్ లక్ష్మీ**




పెబ్బేరు, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెబ్బేరు మండల తహసీల్దార్ లక్ష్మీ అన్నారు. మంగళవారం ఆమె కార్యాలయంలో మాట్లాడుతూ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శిథిలావస్థలో ఉన్న పురతన ఇళ్లు కూలి పోయే ప్రమాదం ఉందన్నారు. అలాంటి కుటుంబాలను గుర్తించి పునరవాసం కల్పించాలని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. మత్స్యకారులు వాగుల దగ్గరకు, కుంటల దగ్గరకు చెరువుల దగ్గరకు చేపల వేటకు వెళ్లకూడదు మరియు చిన్నపిల్లలను కాల్వలు దగ్గరకు కుంటల దగ్గరకి వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం 3నుంచి 4 రోజులు వర్షాలు ఉండటంతో గ్రామాల్లో దండోరా వేయించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల మరియు గ్రామ ప్రజలు అందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ వర్షాల సీజన్లో మన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అందరు కూడా మరిగించిన వేడి నీళ్లను తాగాలని సూచించారు.

# గ్లోబల్ రెయిన్బో పాఠశాలలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం






పాలేరు, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలోని గ్లోబల్ రెయిన్బో పాఠశాలలో ఘనంగా గురుపూజ మహోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఏర్షద్ అహ్మద్ పాల్గొన్నారు. వేడుకలో బాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బావిభారత పౌరులైన విద్యార్థులందరూ పాఠశాలలోనే కాకుండా మీ అందరికీ విద్య నేర్పిన గురువులను జీవితాంతం గుర్తుపెట్టుకుని వారి వెలుగు చూపిన బాటలో పయనిస్తూ తల్లిదండ్రులకు మీరంతా గొప్ప కీర్తి ని తీసుకురావాలని ఆశిస్తున్నాను అని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థులు ఇచ్చిన ఉపన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, ఇంచార్జ్ జాహ్నవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ పాపారావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అలేరు అధ్యాపకుడికి ఉత్తమ పురస్కారం



ఆలేరు, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా శాఖలో పని చేస్తున్న అధ్యపక ఆచార్యులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సెప్టెంబర్ 5 న (మంగళవారం ) గురు పూజత్సవం సందర్భంగా రవీంద్ర భారతి లో అవార్డు ప్రధానం సన్మాన కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం విద్యా శాఖ వారు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్రం అధ్యాపకుడు మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.చిందం సత్యనారాయణ, ఉన్నత విద్యా విభాగంలో గురుపూజోత్సవం సెప్టెంబర్ 5 (మంగళవారం) రోజున వీరు విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రా రెడ్డి, హోం శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అలీ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కమిషనర్లు నవీన్ మిట్టల్, శ్రీదేవసేన, కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్లు, డాక్టర్ రాజేంద్ర సింగ్, డాక్టర్ యాదగిరి, ఏజీఓ డాక్టర్ డిటి చారి, చేతుల మీదుగా ఉత్తమ అవార్డు మరియు సన్మానాన్ని అందుకున్నారు. ఇతను 2011 సంవత్సరం లో ఏపిపిఎస్సి ద్వారా డీగ్రీ అధ్యాపకుడిగా నియామకం అయ్యారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు లో 2018సెప్టెంబర్ నుండి 2022 ఏప్రిల్ వరకు ఎఫ్ఏసి ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తూ కళాశాలకు నాక్ బి ప్లస్ స్థానం పొందుటకు కృషి చేసారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహిత చిందం సత్యనారాయణ కి కళాశాల ప్రిన్సిపాల్ బి. లక్ష్మణ్ నాయక్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, వసుపరి శంకరయ్య, అధ్యాపకులు జయపాల్, రేవతి, హరిత,రాజు, వెంకటేశం, మల్లేశం, నందకుమార్, విద్యాసాగర్, ముత్యాలు,సరిత, బాలరాజు, మమత, ఫాయాజ్, ఉదయ భాస్కర్, రమేష్, శ్రీనివాస్, ఉపేంద్ర, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా గురుపూజోత్సవం

**– ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు**



పెబ్బేరు, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): టీచర్స్ డే ను పురస్కరించుకొని విద్యార్థులు తమ పాఠశాలలోని ఉపాధ్యాయులను గౌరవ వందనంతో ఉపాధ్యాయులను సత్కరించారు. పెబ్బేరు మండలం రంగాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మంగళవారం తమ గురువులకు,

ఉన్నత పాఠశాల గురువులకు టీచర్స్ డే సందర్భంగా టీచర్స్ డే శుభాకాంక్షలు తెలిపి, అనంతరం గురువులకు టీచర్స్ డే సందర్భంగా శాలువా వేసి పూలమాలలతో గురువులను సన్మానించారు. అనంతరం గురువుగా విద్యాభివృద్ధికి సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ నడవడికను చదువులలో ముందుకు సాగుతూ కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బెస్ట్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం






రామన్నపేట, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులతో కలిసి ఘనంగా శాలువ, పూలమాలతో సత్కరించారు. గురుపూజోత్సవ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కనకసేన అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమలో మాట్లాడుతూ విద్యార్థులు సరైన మార్గంలో నడిస్తేనే అన్ని రంగాల్లో రాణించవచ్చని, నేటి బాలలే రేపటి పౌరులుగా మందు తారాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.

అనంతరం బెస్ట్ సేవా సొసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులను సరైన మార్గంలో వివిధ రంగాల్లో తయారు చేసి నిరంతరం ఉపాధ్యాయునిగానే కొనసాగుతూ ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చి దిద్దిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.గోపాల్ రెడ్డి, గణేష్, యోగితా భాలీ, భార్గవి, మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే భవిష్యత్తు మార్గదర్శకులు




**– ఆక్షన్ ఎయిడ్ వాలంటీర్ శోభారాణి**

ఆలేరు, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు ఎదగాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆక్షన్ ఎయిడ్ వాలంటీర్ గ్యాదాపాక శోభారాణి అన్నారు. మంగళవారం ఆలేరు మండలంలోని కొల్లూరు లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయులు శివారెడ్డి, స్వాతి, అంగన్వాడీ టీచర్ లు సుధారాణి, భాగ్య, తదితరులున్నారు.

# పెద్ద అంబర్ పేట్ లో నాభిశిల(బొడ్రాయి అమ్మవారు) పోత

## లింగన్నల స్వామి విగ్రహాల పునఃప్రతిష్టాపన మహోత్సవం

**- కుటుంబ సమేతంగ అమ్మవారికి బోనాలు సమర్పన**

**- టీపీసీసీ కార్యదర్శి,ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, పెద్ద అంబర్ పేట్ లో బుధవారం రోజు జరిగిన నాభిశిల(బొడ్రాయి అమ్మవారు) పోత లింగన్నల స్వామి విగ్రహాల పునఃప్రతిష్టాపన మహోత్సవంలో టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లి బొడ్రాయి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బొడ్రాయి నిర్వచనం అని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఎటువంటి రోగాల బారిన పడకుండా, పాడిపంటలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

# నాయి బ్రాహ్మణులకు కటింగ్ & షేవింగ్ కిట్లు పంపిణీ





రాజపేట,సెప్టెంబర్ 05(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో నాయి బ్రాహ్మణులకు కటింగ్ అండ్ షేవింగ్ కిట్లను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. మండలంలోని అన్ని గ్రామాల నాయి బ్రాహ్మణుల తో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. వారికి ఏ కష్టం వచ్చిన నేను ముందు ఉంటానని తెలిపారు. మీరు రాజకీయాల్లో ముందు ఉండాలని, పని చేసే నాయకుడికి పట్టం కట్టాలన్నారు. మనమంతా ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. నాయి బ్రాహ్మణులు కూడా ఉదయం నుండి రాత్రి వరకు నిలబడి కష్టపడతారు కావున ప్రభుత్వం వెంటనే 50 ఏళ్లకు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎవరికి ఎక్కడ ఆపద వచ్చిన నేను అదుకుంటా అని తెలిపి కటింగ్, షేవింగ్ కీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నేమిల మహేందర్ గౌడ్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, చిలువేరు బాలరాజ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్, రాంజీ నాయక్, విట్టల్ నాయక్, మంచల వీరేశం, యువజన నాయకులు రంగ నరేష్, భాస్కర్ గౌడ్, బసవరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీ ఎన్నిక

**- విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలి**

**- మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



శాయంపేట, సెప్టెంబర్ 05 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. మంగళవారం శాంపేటమండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎస్ఎఫ్ఐ శాంపేటమండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎండీ ఇస్మాయిల్ మండల కార్యదర్శిగా మారేపల్లి చరణ్ ఉపాధ్యక్షులుగా బద్రి రామ్ చరణ్ సహాయ కార్యదర్శిగా సిద్ధార్థ అలాగే మండల కమిటీ సభ్యులుగా నజీర్ ప్రణయ్ మురళి శివ రాజ్ కుమార్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేసిందన్నారు. విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందన్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయకుండా మొండి వైఖరి వహిస్తుందన్నారు అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాల లేక తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. పాలకుల నిర్లక్ష్యం వలెనే ప్రభుత్వ విద్య రంగం తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా భ్రష్టు పట్టిందన్నారు రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వానికి విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్తారని ఈ సందర్భంగా వారు కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన శాంపేట మండల కమిటీకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.

# కల్తీ లేని ఆహారం అందుబాటులో ఉండుటకు చర్యలు తీసుకువాలి

## పౌరసరఫరాల కమీషనర్ అనిల్ కుమార్

## కుడా పల్లెపాడు దామోదర్ విజ్ఞప్తి




వరంగల్,సెప్టెంబర్ 05 (తీన్మార్ న్యూస్): కల్తీ లేని ఆహారం వినియోగదారులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డా.పల్లెపాడు దామోదర్ పౌరసరఫరాల కమీషనర్ అనిల్ కుమార్ ను మంగళవారం హైదరాబాద్ సోమాజిగూడలోని పౌరసరఫరాల భవన్ లో కలిసి కోరారు. అలాగే నారాయణగూడాలోని ఆహార కల్తీ నిరోధక శాఖ తెలంగాణా కార్యాలయంలో డైరెక్టర్ యన్. శివలీల డిప్యూటీ కంట్రోలర్ ఎ.విజయ కుమార్ లను సి.సి.ఐ జాతీయ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రీతి పాండ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సీనియర్ సంయుక్త కార్యదర్శి అన్నాప్రగడ శివ పార్వతిలు తెలంగాణా రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సమస్యలను కమీషనర్, డైరెక్టర్ ల దృష్టికి తెచ్చారు. జాతీయ పోషకాహార మాసం (సెప్టెంబర్ ) సందర్భంగా వినియోగదారుల జాతీయ కమిటీ తెలంగాణ రాష్ట్రంలో చైతన్య కార్యక్రమాలతో పాటు ఆహార కల్తీని అరికట్టి,హొసంపూర్ణ పోషకాహారం అందించాలని వినియోగదారుల ప్రతినిధులు విన్నవించారు. ఫోర్టిఫైడ్ రైస్ ఆవశ్యకతను విని యోగదారులకు వివరించడంతో పాటు రైస్ మిల్లర్లు ఫోర్టిఫైడ్ రైస్ తయారీ, పాకింగ్ పై తప్పనిసరిగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలను పాటించాల్సిన అవసరం ఉందని విన్నవించారు. పౌరసరఫరాల శాఖ, ఆహార కల్తీ నిరోధక శాఖలు సంయుక్తంగా నాణ్యమైన ఆహారాన్ని ఫోర్టిఫైడ్ రైస్ ద్వారా వినియోగదారులకు అందించడం వల్ల జాతీయ పోషకాహార మాసం ఉద్దేశ్యం నెరవేరు తుందని ఉన్నతాధికారులకు వివరించడం జరిగింది. వివిధ వినియోగదారుల సమస్యలను శ్రద్ధగా విన్న అధికారులు వినియోగదారుల చైతన్యానికి కృషి వినియోగదారుల సంఘాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు. ఫోర్టిఫైడ్ రైస్ ను తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో ఆహార పదార్థాలు వాడకం లో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అనంతరం "ఆహార కల్తీ నివారణహొ వినియోగదారుల చైతన్యం" పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఇంకా నేటి కార్యక్రమంలో వినియోగదారుల వ్యవహారాల డిప్యూ టీ కమిషనర్ సి.పద్మ, అసిస్టెంట్ కమిషనర్ షేక్ నసీరుద్దీన్ లు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్కు మోక్షం



కామారెడ : అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణతో స్థానిక సంస్థలకు ఆదాయం, విక్రయదారులకు ఊరట లభిస్తుందని భావించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు మూడేళ్లకు మోక్షం లభించింది. 2020లో దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తుల పరిశీలనకు ప్రభుత్వం జీవో నెం. 131 విడుదల చేసింది. లే అవుట్ లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయడం అక్రమ లేఅవుట్లు విచ్చలవిడిగా అమ్మకాలు, కొనుగోలు చేయడంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం లేఅవుట్లేని ప్లాట్లకు రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది.

# విద్యార్థుల తలరాత మార్చేది ఉపాధ్యాయులే

## విద్యా బోధనతో పాటు వ్యక్తిత్వ నిర్మాణంపై శ్రద్ధ వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ఇంఛార్జి డీఎస్ వెంకన్న




ములుగు, సెప్టెంబర్ 05 (తీన్మార్ న్యూస్): విద్యార్థుల తలరాత మార్చేది ఉపాధ్యాయులే, విద్యార్థులకు విద్యా బోధనతో పాటు వ్యక్తిత్వ నిర్మాణంపై శ్రద్ధవహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇంఛార్జి డీఎస్ వెంకన్న అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించు కొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఇంఛార్జి డీఎస్ వెంకన్న, ఎంపిపి గండ్ర కోట శ్రీదేవి లతో కలిసి పాల్గొనీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తాను జీవితంలో ఎదగడానికి తన తల్లిదండ్రులు, గురువులు నేర్పిన విద్యా బుద్ధులు కారణమని, వారికి ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటానని అన్నారు. ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించు కుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులను సైతం అద్భుతంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు అనేకమంది ఉన్నారని, నేను కూడా ఉపాధ్యాయ వృత్తి నుండే ఈ హోదాకు వచ్చానని తెలిపారు. విద్యార్థుల ప్రగతి కోసం కృషిచేసిన ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం సంతోషకరమని, విద్యార్థుల విద్యాభివృద్ధి తో పాటు వారు సత్రువర్తనతో మెలిగే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని, విద్యార్థుల విద్యాసామర్థ్యం తో పాటు వ్యక్తిత్వ వికాసంపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు చదువు కేవలం ఉపాధి కోసం మాత్రమే అని కాకుండా, మన వ్యక్తిత్వాన్ని మార్చేందుకు, సమాజంలో మనకు ఎదురయ్యే సమస్యలను



దృఢంగా ఎదుర్కొనేందుకు విద్య ఉపయోగపడాలని అన్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచి మంచి అలవాట్లు నేర్పాలని, నూతన విధానంలో విద్యాబోధన ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరిగి మంచి ఫలితాలు సాధిస్తున్నామని, భవిష్యత్తులో సైతం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ మరిన్ని మెరుగైన ఫలితాలు సాధన దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి మాట్లాడుతూ గొప్ప పండితుడు, దేశ మొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు సమాజంలో అత్యంత గౌరవం లభిస్తుందని, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, వారు చేసే కృషి ఫలితంగానే నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదుగుతారని ఆమె అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ పాణీని, మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తి పట్ల శ్రద్ధ,విద్యార్థులకు సులువుగా చేరవేసే విధంగా కమ్యూనికేషన్స్ స్కిల్స్అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు చేసే తప్పులను ఎప్పటికప్పుడు పసిగడుతూ వాటిని సరి చేయాలని, విద్యార్థులకు ఉన్న లోపాలను గుర్తించి వాటిని సవరించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, ప్రతి విద్యార్థి పై శ్రద్ధ వహిస్తూ వారి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ఉపాధ్యాయులు తగిన కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 39 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి, ఎంఈఓ తాడ్వాయి సాంబయ్య, సెక్రటరీ విజయమ్మ, సిఓలు రాజు, సుదర్శన్ రెడ్డి, రమాదేవి, సాంబయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం

## శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు



వెంకటాపూర్, సెప్టెంబర్ 05 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలను వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి తెలియజేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణను జ్ఞానాన్ని పెంపొందించి లక్ష్యం పట్ల వారికి స్పష్టమైన అవగాహన కలిగించి వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది అని మండల పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి అన్నారు. మాతృదేవోభవ పితృదేవోభవ అనే సూక్తి తల్లిదండ్రుల తర్వాత గురువుకున్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల సంక్షేమానికి అభివృద్ధికి సమర్థవంతమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని పునర్ఘటించారు. గురుకుల విద్యలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని నాణ్యమైన విద్యను అందిస్తూ రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో ముందంజలో ఉందని కొనియాడారు. గుణాత్మకమైన విద్యను అందిస్తూ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ సత్ఫలితాలను ఇస్తున్నదని తెలంగాణ ప్రభుత్వం విధానాలతో నేడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు చదువుల్లోనూ క్రీడల్లోనూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని విద్యా రంగ ప్రగతి పట్ల తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అంకితభావానికి చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదని గురువులపై ప్రతి విద్యార్థి అంకిత భావంతో ఉండాలని సూచించారు చదువు చెప్పేవారు మాత్రమే గురువులు కాదని సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరు గురువులేనన్నా విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలోకి రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉంటుందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందని పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలతో హైటెన్షన



ఖమ్మం,: భవన నిర్మాణానికి అన్ని అనుమతులు తీసుకున్నా.. ప్లానింగ్ నుంచి మొదలు అన్ని నిబంధనలు పాటించినా నిర్మాణ సమయంలో స్వల్ప తేడా వచ్చిందంటే చాలు.. కార్పొరేషన్ అధికారులు ఆ నిర్మాణాన్ని అన ఆథరైజ్డ్ కనస్ట్రక్షన (యూ ఏసీ)గా నమోదు చేసుకుంటారు. ఇంటి నెంబరు కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో ఏటా చెల్లించే ఇంటిపన్నుకు అదనం గా రూ. 2వేల వరకు వసూలు చేస్తున్నారు. అది కావాలని చేసింది కాదని, నిర్మాణ సమయంలో స్వల్ప తేడా వచ్చిందని చెప్పినా పట్టించుకోరు. తాము విధించిన సొమ్ము చెల్లించాల్సిందేనని నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. సామాన్యుల విషయంలో ఎంతో నిక్కచ్చిగా వ్యవహరించే అధికారులు.. కొందరి విషయంలో మాత్రం తమ నిబంధనలను పక్కన పెట్టేస్తారు. కాసులకు కక్కుర్తి పడి.. అసలు ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా అక్రమ నిర్మాణాలు చేసిన వారికి వత్తాసు పలుకుతుంటారు. అందుకు నగరంలో పలు చోట్ల హైటెన్షన్ విద్యుత లైన్ల కింద జరిగిన.. జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలే నిద ర్శనం. సాధారణంగా ఎవరైనా ఇంటి నిర్మాణానికి అనుమతుల కోసం దరఖాస్తు చేస్తే.. ఆ ప్రాంతంలో విద్యుత లైన నుంచి అన్ని అంశా లను పరిశీలించే అధికారులు పెద్దపెద్ద విద్యుత లైన్లు ఉన్న ప్రాంతాల్లోనూ నిర్మాణాలకు అనుమతులిస్తున్నారు. అలాంటి లైన్ల కింద చేపట్టిన నిర్మాణాలతో ఏదైనా ప్రమాదం జరిగి.. ఆస్తి, ప్రాణ నష్టం జరిగితే పరిస్థితేంటన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కేవలం ప్రమాదం జరిగినప్పుడే స్పందిస్తున్న అధికారులు.. ప్రక్షాళన చర్యల విషయంలో పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పల్లె ప్రాంతాలు, పట్టణ, నగర ప్రాంతాల్లో 11కేవీ, 33 కేవీ లాంటి విద్యుత లైన్ల కారణంగా ఏటా పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడటంతోపాటు, మూగజీవాల ప్రాణాలు కూడా గాల్లో కలుస్తుండగా.. పలు సంఘటనల్లో ఆస్తి నష్టాలు జరుగుతున్నాయి. అలాంటిది ఇక 132, 220, 400కేవీ లాంటి హై టెన్షన లైన్లు తాకితే, దాని వల్ల ఏదైనా ప్రమాదం తలెత్తితే జరిగే నష్టాన్ని ఊహకే అందని పరిస్థితులు ఉంటాయి. అయితే కొన్నేళ్లుగా ఇలాంటి నష్టం జరగకపోయినా.. ఇటీవల ఖమ్మం ప్రశాంతినగర్లో జరిగిన సంఘటనను పరిశీలిస్తే అధికారులు చేసే తప్పిదాలు ఎంతటి నష్టాన్ని చేకూరుస్తాయో అర్థమవుతోంది. 1975నుంచి దశలవారీగా ఖమ్మానికి ఉన్న విద్యుత అవసరాల మేరకు కొత్తగూడెం, బూడిదంపాడు, పెద్ద గోపతి, ఆరెంపుల, కూసుమంచి లాంటి ప్రాంతాలకు ఖమ్మం నగరానికి కలుపుతూ 30కిలోమీటర్ల మేర 132కేవీ విద్యుత హైటెన్షన లైన్లను ఏర్పాటు చేశారు. కాగా ఆయా హైటెన్షన లైన్లకు సంబంధించి ట్రాన్స్కో నిబంధనల ప్రకారం నిర్మాణాలు, రహదారులు చేపట్టకూడదు. కానీ ప్రస్తుతం ఖమ్మం నగరంలో సుమారు 10వేలకు పైగానే సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు ఆయా లైన్ల కిందనే చేశారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండానే కొందరు అక్రమార్కులు భారీ భవంతులు నిర్మించినా అధికారులు పట్టించుకోకపోవడం లేదన్న ఆరోపణలున్నాయి. ఆ ప్రాంతాల్లో అసలు అనుమతులే ఉండవంటే..

కొందరు ఏకంగా పెంట్ హౌజ్లు వేసేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వెనుక కార్పొరేషన్ అధికారుల ప్రమేయం ఏ మేరకు ఉందో అర్థమవుతోంది. అక్రమంగా నిర్మాణాలు చేపడితే వాటిని అడ్డుకుని కూలగొట్టే అధికారం కార్పొరేషన్ అధికారులకు ఉంది. ముందుగానే అక్రమ నిర్మాణాలు, అవకతవకలను పరిశీలించేందుకు కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆర్అండ్బీ, నీటిపారుదల శాఖ, మునిసిపల్ కమిషనర్తో ఓకమిటీ కూడా ఉంది. అయితే కొందరు కిందిస్థాయి అధికారులు కార్యాలయాల నుంచి బయటకు కదలకపోవడం, తమ కింద ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకుని వారితోనే పనులన్నీ మమ అనిపించడం లాంటి కార్యక్రమా లతో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోందన్న వాదన వినిపిస్తోంది. అంతేకాదు ఆయా హై టెన్షన విద్యుత లైన్ల కింద చేసిన నిర్మాణాలకు అధికారులు ఇళ్ల నెంబర్లు కూడా కేటాయించడం గమనార్హం. దాని వెనుక పెద్ద ఎత్తున నగదు చేతులు మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే పలు ప్రాంతాల్లో చేపట్టే ఇళ్ల నిర్మాణాలకు కార్పొరేటర్లు అండదండలు పుష్కలంగా ఉంటున్నాయన్న వాదనా ఉంది. అలా ఖమ్మం నగరంలోని కైకొండాయి గూడెం, జయనగర్ కాలనీ, అమరావతి నగర్, ఖానాపురం హవేలీ ప్రాంతాల్లో హైటెన్షన్ లైన్ల కింద బోలెడన్నీ ఇళ్లు అక్రమంగా నిర్మాణాలు చేసినట్టు తెలుస్తోంది.

# రైసు మిల్లుల్లో ధాన్యం నిల్వలకు చోటు కరువు

కామారెడ్డి, : జిల్లాలోని రైసు మిల్లుల్లో గత యాసంగి, వానాకాలం సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి. సీఎంఆర్ ధాన్యం, రైసుమిల్లుల్లో, గోదాంలలో ఎక్కడికక్కడే నిల్వలు అలాగే ఉండిపోయాయి. రాష్ట్ర గిడ్డంగులు, ఎఫ్‌సీఐ గోదాంలు ఖాళీ కాకపోవడంతో మిల్లుల్లో కస్టం మిల్లింగ్ ధాన్యం సంచులు నిల్వలు అలాగే ఉండిపోవడంతో ఈ యాసంగి సీజన్ ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు మిల్లుల్లో చోటు లేకుండా పోతోంది. ఈ సీజన్‌లో కొనుగోలు చేసే ధాన్యాన్ని ఎక్కడ దింపుకోవాలంటూ మి ల్లర్లు సైతం తర్జనభర్జన పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎఫ్‌సీఐ నుంచి సకాలంలో వ్యాగన్లు రాక మిల్లుల్లో, గోదాంలో గత సీజన్‌లకు సంబంధించి ధాన్యం అలాగే ఉండడంతో అధికారులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రారంభమయ్యాయి. కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యాన్ని తరలించే అవకాశం ఉంది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 200లకు పైగా రైసుమిల్లులు ఉన్నాయి. ఇందులో 135 రా రైసుమిల్లులు ఉండగా 35పైగా బాయిల్డ్ రైసుమిల్లులు ఉన్నాయి. జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యాన్ని బాయిల్డ్ రైసుమిల్లులకు కేటాయిస్తోంది. ఈ మిల్లుల్లో ఇప్పటికే గత వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి ధాన్యం నిల్వలు అలాగే ఉండిపోయాయి. మరోవైపు గోదాంలు కూడా ఖాళీగా లేవు. జిల్లాలో రెండు చోట్ల మాత్రమే ఎఫ్‌సీఐ గోదాంలు ఉన్నాయి. ఈ గోదాంల్లో సైతం సీఎంఆర్ నిల్వలు పేరుకుపోయాయి. ఎఫ్‌సీఐ నుంచి సకాలంలో వ్యాగన్లు రాకపోవడంతో ఈ గోదాంలలో నిల్వలు ఖాళీ కావడం లేదని సంబంధిత శాఖ అధికారులు



చెబుతున్నారు. జిల్లాలో గత యాసంగి, వానాకాలం సీజన్‌లకు సంబంధించింది కూడా ధాన్యం మిల్లుల్లోనే ఉండిపోయింది. 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి 2,76,677 మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసి మిల్లులకు కేటాయించారు. ఈ ధాన్యాన్ని మిల్లర్లు మర ఆడించి సీఎంఆర్ కింద తిరిగి ప్రభుత్వానికి 1.88 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తిరిగి అప్పగించాల్సి ఉంది. ఇందులో ఇప్పటి వరకు 1.33 వేలు మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైసును ప్రభుత్వానికి అప్పగించారు. మరో 55వేల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైసు మిల్లుల వద్దే ఉంది. గత వానాకాలం సీజన్‌లోనూ 4.90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లర్లకు అప్పగించారు. ఈ సీజన్‌కు సంబంధించి ఒక టన్ను కూడా సీఎంఆర్‌ను ఇప్పటికీ తిరిగి అప్పగించలేదు. జిల్లాలో ఎఫ్‌సీఐ గోదాంతో పాటు సాధారణ గోదాంలు సుమారు 35కు పైగానే ఉన్నాయి. ఈ గోదాంలో ఎఫ్‌సీఐ సంస్థయే అధిక కెపాసిటీ గల ధాన్యం నిల్వలే ఉంటాయి. జిల్లాలోని కామారెడ్డి శివారులోని గత కలెక్టరేట్ సమీపంలో 15వేల మెట్రిక్ టన్నుల, నర్సన్నపల్లి వద్ద 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఎఫ్‌సీఐ గోదాంలు మాత్రమే ఉన్నాయి. వీటితో పాటు బాన్సువాడలో ఎఫ్‌సీఐ గోదాంలు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే ?సీఎంఆర్ బియ్యం నిల్వలతో నిండిపోయాయి. ఇక మిగతా గోదాంలు ఎరువుల నిల్వలతో నిండిపోయాయి. కామారెడ్డిలోని 4 ఎఫ్‌సీఐ గోదాంలు గత కొన్నిరోజుల నుంచి ఖాళీగా లేవు. ఈ గోదాంలోని సీఎంఆర్‌ను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు కొన్ని రోజులుగా వ్యాగన్లు రాక అలాగే ఉండిపోతున్నాయి. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై అధికార యంత్రాంగం సిద్ధం అవుతోంది. ఈ సీజన్‌లో 6 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ లెక్కన కొనుగోలు కేంద్రాలకు 5.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు తరలించే అవకాశం ఉంది. కానీ ఇటీవల వరి పంటకు వచ్చిన తెగుళ్లతో దిగుబడులు తగ్గుతాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన 4.20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశం ఉందని కొనుగోలు కేంద్రాలకు 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అదికారులు భావిస్తున్నారు. కొనుగోళ్లకై జిల్లా వ్యాప్తంగా 350 కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే 27 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే కేంద్రాల నుంచి ?ధాన్యాన్ని రైసుమిల్లులకు తరలించడంపై అధికారులు మిల్లర్లు తర్జన భర్జన పడుతున్నారు. మిల్లుల్లో ధాన్యాన్ని దింపుకునేందుకు చోటు లేకపోవడం, గోదాంలు ఖాళీ లేకపోవడంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎక్కడ దాచేదనే దానిపై సందిగ్ధత నెలకొంటుంది.

## కొండగట్టుకు కాళేశ్వరం జలాలు



మల్యాల : సీఎం కేసీఆర్ అన్నట్లుగానే కొండగట్టు ఆంజనే యస్వామి దేవస్థానానికి కాళేశ్వరం జలాలు చేరుకోనున్నాయి. ఇందుకు గాను ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ పూర్తి కాగ పైపులైన్ మార్గంలో చదును పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జడ్పీటీసీ కొండపల్కుల రామ్మోహన్‌రావు ప్రారంభించారు. ఫిబ్రవరి 15న కొండగట్టుకు సీఎం వచ్చిన సందర్భంలో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా కొండ పైన సమృద్ధిగా నీటి వనరులు అందుబాటులో ఉంచడానికి సమీప వరదకాలువ నుంచి సంతోళ్ల లొద్ది ద్వారా నీటిని తీసుకురావాలని ఆ దేశించారు. దీంతో ఇరిగేషన్ అధికారులు పలు మార్లు పర్యటించి ప్రతిపాద నలను ప్రభుత్వానికి నివేదించారు. రూ.13.50 కోట్లు మంజూరు చేయడంతో ఇటీవటే టెండర్లు పూర్తయ్యాయి. వరదకాలువ 81 కి.మీ వద్ద నుంచి సంతో ళ్లలొద్ది వరకు పైప్‌లైన్ ద్వారా నీటిని తరలించనున్నారు. వరదకాలువ వద్ద పంపుహౌస్ నిర్మించి అక్కడ ఏర్పాటు చేసే రెండు పంపు మోటార్ల ద్వారా నీటిని సంతోళ్లలొద్ది వరకు పంపి అక్కడి నుంచి కొండపైకి కాళేశ్వరం జలాలు వెళ్లనున్నాయి. పనులను ఆరు నెలల్లో ముగించాలని ప్రభుత్వం కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు అధికా రులు తెలిపారు.

## విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర కీలకం



వికారాబాద్ : విద్యార్థుల జీవితంలో గురువుల పాత్ర కీలకమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పాపిరెడ్డి అన్నారు. వికారాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లోట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యుడు నాగయ్య ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, కోశాధికారిగాప్రకాశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చిన్న చిన్న ప్రైవేటు పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. నాణ్యమైన విద్య అందినప్పుడు విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి చూపుతారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రైవేటు పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌ఎన్ రెడ్డి, రాంచందర్, కేఎస్ రెడ్డి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలకు భారీగా తరలనున్న ధాన్యం

వికారాబాద్, : ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. గతంలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా కొన్ని రోజులుగా కార్యాచరణతో పనిచేస్తున్నారు. వరి విస్తీర్ణం ఆధారంగా జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు, ఇతర సదుపాయాల కల్పనకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో యాసంగిలో 90,522.05ఎకరాల్లో వరి సాగుచేశారు. దీన్ని బట్టి 2,04,000 టన్నుల ధాన్యం దిగుబడొచ్చే ఆస్కారముండగా, గ్రేడ్ రకాల ధాన్యం 11,878 మెట్రిక్ టన్నులొస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. మొత్తం దిగుబడిలో స్థానిక అవసరాలకు 38,760టన్నులు, విత్తనం కోసం 2125టన్నులు వినియోగించొచ్చని అనుకుంటున్నారు. ఇవన్నీ పోను కొనుగోలు కేంద్రాలకు 1,65,240టన్నుల ధాన్యం రావొచ్చని అంచనా వేస్తున్నారు. అందుకు జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలేర్పాటుకు నిర్ణయించారు. వాటిలో ఐకేపీ ఆధ్వర్యంలో 24, ప్యాక్స్ 58, డీసీఎంఎస్ 33, ఏఎంసీలు 5, ఎఫ్‌ఏసీఎస్ ఆధ్వర్యంలో 3 కేంద్రాల చొప్పున ఏర్పాటుకు ప్రతిపాదించారు. జిల్లాలోని 18 మండలాల్లో వరి సాగు చేశారు. అత్యధికంగా బొంరాసపేట మండలంలో 14,777.13 ఎకరాల్లో, అత్యల్పంగా మర్పల్లి మండలంలో 0.25 ఎకరాల్లో సాగు చేశారు. మండలాల వారీగా చూసుకుంటే దోమ మండలంలో 12,935.13 ఎకరాల్లో, దౌల్తాబాద్ 11,159.34, యాలాల్ 10,949.21, కొడంగల్ 7,458.18, కులకచర్ల 7,357.35, పరిగి 5,501, ధారూరు 4,650.09, తాండూరు 4,518.05, చౌడాపూర్ 3,735.38, పెద్దేముల్ 3,567.13, బషీరాబాద్ 3,446.14, మోమిన్‌పేట్ 212.32, వికారాబాద్ 124.28, పూడూరు 47.2, నవాబ్‌పేట 44.29, కోట్‌పల్లి మండలంలో 33.2 ఎకరాల చొప్పున వరి సాగు చేశారు. ఏప్రిల్ నెల చివరి వారం వరకల్లా 15వేల టన్నుల ధాన్యం మార్కెట్‌కొచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మేలో 1.1లక్షల టన్నులు, జూన్‌లో 40,240 టన్నుల చొప్పున కొనుగోలు కేంద్రాలకు రావొచ్చని భావిస్తున్నారు. ఏప్రిల్ మూడో వారం చివరి కల్లా వరి కోతలు జోరందుకోనున్నాయి. ఈ లోగా కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. జిల్లాలో 123 కొనుగోలు కేంద్రాలేర్పాటు చేయాలని, మొత్తం 41.31లక్షల గన్నీ బ్యాగులు అవసరమవుతాయని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రేషన్ డీలర్ల వద్ద, ఇంతకు ముందు ఉపయోగించినవి 19,52,200, కొత్త బస్తాలు 19,07,500 చొప్పున అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఇంకా 3,23,240 బ్యాగులు అవసరమని అంచనా వేశారు. 3వేల టార్పాలిన్ షీట్లు అవసరం ఉండగా 2,400 ఉన్నాయని, 600 షీట్లు తెప్పించేందుకు చర్యలు చేపట్టారు. ధాన్యాన్ని శుభ్రం చేసేందుకు 123 ప్యాడీ క్లీనర్లు అవసరం అని ప్రతిపాదించారు. ధాన్యంలో తేమ శాతం పరిశీలనకు 246 మీటర్లు అవసరం కాగా.. 275 ఉన్నాయి. 264ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు సిద్ధంగా ఉంచారు. సేకరించిన ధాన్యం నిల్వలకు తాండూరు, పరిగి, కొడంగల్‌ల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీల గోదాములను సిద్ధం చేశారు.ఒక్కో గోదాములో 2,500 టన్నుల వంతున మూడు గోదాముల్లో 7,500 టన్నుల ధాన్యం నిల్వకు అవకాశం ఉంది. అదనంగా వచ్చే ధాన్యాన్ని ఎక్కడ నిల్వ చేయాలనే విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారు. జిల్లాలో గతంలో ధాన్యం సేకరణ ప్రారంభమైనా గన్నీ బస్తాలు అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గన్నీ బ్యాగులు లేక కొనుగోళ్లు నిలిచిపోయిన సందర్భాలు సైతం ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించక నిల్వలు పేరుకుపోయి కేంద్రాల వద్ద రోజుల తరబడి పడిగాపులతో రైతులు ఇబ్బందులుపడ్డారు. ఆన్‌లైన్‌లో సాగు విస్తీర్ణం నమోదుకాక కూడా ఇక్కట్లు పడ్డారు. ధాన్యం తెచ్చిన తర్వాత వర్షాలు కురుస్తుండడంతో వడ్లు తడిసి నష్టపోయారు. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు



అవసరమైన టార్పాలిన్లు లేక ఇబ్బంది పడ్డారు. గతంలో ఎదురైన ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఇప్పటి నుంచే అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటేనే అవాంతరాలు లేకుండా కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది.

## దివ్యాంగులపై దాడులు అమానుషం



సిరిసిల్ల: దివ్యాంగులపై దాడులు అమానుషమని, దాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయని జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మంగళారపు రాజేందర్ అన్నారు. సిరిసిల్ల పట్టణం శ్రీభగవాన్ సత్యసాయి సేవా మందిరం ఆవరణలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేందర్, జిల్లా నాయకుడు మామిడాల నరేష్ మాట్లాడారు. రాష్ట్రంలో అక్కడక్కడ దివ్యాంగులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల హక్కుల చట్టం 2016పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దివాంగ్యులపై దాడులు చేసిన వారిపై ఫిర్యాదు చేసినా రాష్ట్రంలో అక్కడక్కడ కేసులు నమోదు కావడం లేదని, నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగుల హక్కుల చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. దివ్యాంగులపై రాష్ట్రంలో ఎక్కడ దాడులు జరిగినా పాలకులు, అధికారులు వెంటనే స్పందించాలని, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్

తాండూరు, : తాండూరు నియోజకవర్గంలో కాగ్నా, కాక్రవేణి నదుల్లో ఇసుక తవ్వకాలు చేపడుతూ అక్రమార్కులు దోచుకుంటున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. గతంలో ఇసుక అమ్మకాల ఇసుక అక్రమ రవాణాకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వ నిర్ణయించింది. ప్రభుత్వమే ఇసుక అమ్మి ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు నిర్ణయించింది. వాల్టా చట్టానికి అనుగుణంగా కలెక్టర్ ఆధ్వర్యంలో తహసీల్దార్లకు బాధ్యతలు కట్టబెట్టి ఇసుకను తవ్వకునే ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీనిపై ఇటీవల కలెక్టర్, మైనింగ్, భూగర్భ జలశాఖ అధికారులతో సమీక్షించారు. ఒక్కో ట్రిప్పు ఇసుక ట్రాక్టర్ తరలింపునకు రూ.600 చొప్పున ఫీజు విధించారు. జిల్లాలో అత్యధికంగా ఇసుక తాండూరు డివిజన్ పరిధి తాండూరు, బొంరాసపేట్, యాలాల, కొడంగల్, పెద్దేముల్, బషీరాబాద్ మండలాల్లో లభ్యమవుతుంది. ఈ ప్రాంతాల్లోనే పెద్దఎత్తున అక్రమ రవాణా సైతం జరుగుతోంది. కాగ్నా, కాక్రవేణి, మూసి నదుల్లో ఇసుక తవ్వుతూ రాత్రీ పగలు తేడా లేకుండా రవాణా చేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.4వేల నుంచిరూ.6వేల వరకు అమ్ముతున్నారు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం




అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా రూ.600 తహసీల్దార్ కార్యాలయంలో చెల్లించి ట్రాక్టర్ ఇసుక పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. దీనికి ఆన్‌లైన్ చెల్లింపులను సైతం అనుమతించనున్నారు. కాగా ఇసుక తవ్వకం, లోడింగ్, ట్రాక్టర్ రవానా తదితర ఖర్చులను వినియోగదారుడే భరించాలి. గతంలో ఇసుక అమ్మకాలగతంలో ఇసుక అమ్మకాల కోసం ప్రభుత్వం రూ.1800 నిర్ణయించగా,ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ధరను రూ.600కు తగ్గించారు. కొత్త విధానంలో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోనున్నారు. ఇసుక రవాణా ట్రాక్టర్లను జీపీఎసతో అనుసంధానం చేసి అమ్మకాలు జరపాలని నిర్ణయించారు. కాగా ఇందుకు సంబంధించి వారం రోజుల్లో పూర్తిస్థాయి విధి విధానాలను ప్రభుత్వం వెల్లడించనుంది.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్ల : జూనియర్ కార్యదర్శుల ప్రొబిషన్ కాలం ఈ నెల 11వ తేదీతో పూర్తయిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయాలని లేకుంటే ఈ నెల 28వ తేదీ నుంచి సమ్మె చేయనున్నట్లు తెలంగాణ పంచాయతీ సెక్రటరీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్‌తోపాటు జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జడ్పీ సీఈవో గౌతంరెడ్డిలను కలిసి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయడంతో పాటు గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొహిబిషన్ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలన్నారు. 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీకాంత్, సిద్దుల శ్రీనివాస్,బూస మల్లిఖార్జున్, గుజ్జె వాణి, ఉన్నారు.

# సత్ఫలితాలు ఇస్తున్న నీటికుంటలు

జన్నారం : కవ్వాల్ అభయారణ్యంలో వన్య ప్రాణుల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ అధికా రులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. వన్య ప్రాణులకు అవసరమైన ఆహారం, నీటిని ఏర్పాటు చేయ దంతో పాటు వాటిని సంరక్షించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇక్కడ వన్య ప్రాణులు, పక్షి జాతుల సంఖ్య పెరిగింది. వేసవిలో అట వీప్రాంతంలో నీటి కుంటలు ఏర్పాటు చేసి నీరు నింప దం తో వన్యప్రాణులు, పక్షులు దాహార్తి తీర్చుకుంటున్నాయి. గతంలో లేని విధంగా ఈ సంవత్సరం వేసవిలో ఉష్ణోగ్ర తలు అధికమయ్యాయి. గత మార్చి, ఏప్రిల్‌తో పోలిస్తే ఈ యేడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ఉష్ణోగ్రత్తలు అత్యధి కమయ్యాయి. గత నెల నుంచి పోల్చిన క్రమంలో ఉష్ణోగ్ర తలు 43 డిగ్రీల ఉష్ణోగత్రలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తీవ్రతమయ్యే అకాశాలు లేకపోలేదు. ఎంతటి జలసిరులు ఉన్నా ఉష్ణోగ్రతలు పెరుగు తుండడంతో నీటి నిల్వపై అటవీ అధికారులు దృష్టి సారిస్తున్నారు. అటవీ అధికారులు వన్య ప్రాణులకు నీటి లభ్యతతో పాటు గడ్డి క్షేత్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈయేడు కవ్వాల టైగర్ జోన్‌లో ఉష్ణోగ్రతలు అధికం కావడంతో వన్య ప్రాణు లకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో అటవీ శాఖ అధికారులు పక డ్బందీగా ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యంగా పల్లపు ప్రాం తాలతో పాటు లోతట్టు ప్రాంతాలను గుర్తించడమే కాకుం డా వన్య ప్రాణులు సంచరించే ప్రాంతాలను ఎన్నుకుని వాటి ప్రాంతాల్లో నీటికుంటలు, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయడంతో సాసర్‌వేల్స్ ఏర్పాటు చేయడం చేపట్టారు. దీంతో అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు పెరిగాయి. ము ఖ్యంగా గత మూడేళ్లలో



నీటికుంటలు అధికంగా తవ్వ దంతో నీటి నిల్వలు అంతరించపోకుండా సోలార్ పంపులు వేయడం వల్ల ప్రకృతి సిద్ధంగా నీటి నిల్వలు పెరిగాయి. దీంతో వన్య ప్రాణుల దాహార్తి పూర్తిస్థాయిలో తీరే విధంగా అటవీ ప్రాంతంలో నీటి నిల్వలు పెరిగాయి. కవ్వాల అటవీ ప్రాంతంలో నీరు దొరకక వన్యప్రాణులు మృత్యువాత పడడంతో గతంలో వాగులు వంకల్లో బావులు తవ్వేవారు. వాటికి భిన్నంగా రెండు సంవత్సరాలుగా కంపా నిధులతో పల్లపు ప్రాంతాలను ఎంచుకుని విస్తారంగా నీటి కుంటలను లోతట్టు ప్రాంతాల వద్ద ఏర్పాటు చేయడంతో వర్షాకాలంలో కురిసిన నీరు చేరడమే కాకుండా కడెం ప్రధాన కెనాల్‌కు అనుసంధానంగా కొన్ని చెక్ డ్యాంలతో పాటు నీటికుంటలు ఏర్పాటు చేశారు. దీంతో కాలంతో సం బంధం లేకుండా నీరు పుష్కలంగా ఉండేలా చర్యలు చేపట్టారు. దీనికి తోడు నీటి కుంటల వద్ద సోలార్ పంపులు ఏర్పాటు చేయడం వల్ల 24 గంటల పాటు సోలార్‌తో నడిచే పంపుల ద్వారా నీరు బయటకు రావడంతో వన్యప్రాణుల దాహార్తి తీరుతుంది. వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం మరో పరీక్షగా ఉన్న నేపథ్యంలో అధికారులు ప్రత్యేకంగా మ్యాప్‌ను రూపొందించారు. మ్యాప్ ఆధారంగా .నీటి లభ్యత ప్రాంతలను ఎంచుకుని గడ్డి క్షేత్రాలను ఏర్పాటు చేశారు. దీంతో శాకాహార జంతువులకు ఆహారం (గడ్డి, నీరు) లభించే ప్రాంతాలను ఎంచుకునే విధంగా తయారు చేశారు. దీంతో ఏ ప్రాంతంలో పచ్చి గడ్డి దొరుకుతుందో అదే ప్రాంతంలో నీరు లభించడంతో వన్య ప్రాణులు గ్రామాల్లోకి రావడం తక్కువైంది. ఈ వేసవిలో నీటి కోసం 80 సాసర్‌వెల్స్ ఏర్పాటు చేయగా 130 నీటి కుంటలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 80 కుంటల వద్ద సోలార్ పంపులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కవ్వాల అభయారణ్యంలో వేసవి వస్తుందనగానే వన్య ప్రాణుల దాహార్తి తీర్చడం, కార్చిచ్చు నుంచి అడవిని కాపా డుకోవడం అటవీ శాఖ అధికారుల ముందున్న పరీక్షలు. ఈ నేపథ్యంలో అటవీ అధికారులు కార్చిచ్చు బారిన పడకుండా నాలుగు సంవత్సరాలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక మిషనరీతో ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయడం, దీంతో పాటు పశువులను అడవిలోకి రానివ్వకుండా చూడడంతో కార్చిచ్చును పూర్తిస్థాయిలో విధంగా అభివృద్ధి చేశారు. దీంతో పాటు ఏ అటవీ ప్రాంతంలో కార్చిచ్చు మొదలైందో దానిని శాటిలైట్ ద్వారా అనుసంధానం చేసి బీట్ అధికారితో పటు ఉన్నతాధికా రులకు మెస్సెజ్ వచ్చేలా చర్యలు చేపట్టారు. దీంతో కార్చి చ్చు ఉన్న ప్రాంతానికి అధికారులు త్వరగా చేరుకుని ఆర్పివేస్తున్నారు. కవ్వాల టైగర్ జోన్‌లో గతంలో పదుల సంఖ్యలో దాహా ర్తి తీర్చుకునేందుకు వచ్చి వన్య ప్రాణులు మృత్యువాత పడేవి. ఇప్పుడు వన్య ప్రాణుల మృత్యువాత 98 శాతం తగ్గిందని అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఈ యేడు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. భూగర్భ జలాలన్నీ అడుగంటి పోయే పరిస్థితి నెలకొంది. ఈ తరుణంలో అటవీ శాఖ అధికారులు వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# అసైన్డ్ భూముల్లో అక్రమ కట్టడాలు..

ఆదిలాబాద్:జిల్లా స్థాయి అధికారులంతా ఉండే ఆదిలాబాద్ పట్టణంలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పలువురు అక్రమార్కులు పాగా వేస్తున్నారు. అధికారులను మచ్చిక చేసుకొని తమ పని సాఫీగా కానిచ్చేస్తున్నారు. తాజాగా పట్టణంలోని దుర్గానగర్ కాలనీలో ఉన్న అసైన్డ్ భూమిలో కొందరు అక్రమంగా నిర్మాణాలు చేపడుతుండటం అందరిని కలవరపరుస్తోంది. నీకింతా, నాకింత అంటు ప్లాట్లు చేసి స్థలాలు కేటాయించుకోవడమే కాకుండా అక్కడ ఏకంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండటంతో అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చూస్తే అక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలం కనిపిస్తుంది. తొలుత రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుంటారు. ఇంకేముంది ఒకటి రెండు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణాలు వెలుస్తాయి. ఆ తరువాత వాటికి పన్ను కోసమని ఎలా గోలా ఇంటి నంబర్లు కేటాయించుకుంటారు. ఆ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకొని దర్జాగా పాగా వేస్తారు. దుర్గానగర్ కాలనీలో స్థలాలకు డిమాండ్ పెరగడంతో.. అచ్చం ఇదే రీతిలో కొందరు అక్కడ ఇంటి నిర్మాణాలు ప్రారంభించారు. దాదాపు 30కి పైగా ఒకేసారి ఇళ్ల నిర్మాణాలు మొదలైనా... రెవె న్యూ అధికారులెవరూ అటు వైపు కన్నెత్తిచూడడం లేదు. దీంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మావల మండలం దస్నాపూర్ శివారు సర్వే నం.21 పరిధిలోని ఆ భూమిపై ఇప్పటికే హైకోర్టులోనూ కేసు నడుస్తోంది. అయినా కొందరు వ్యక్తులు రెవెన్యూ అధికారుల అండదండలతో అక్కడ నిర్మాణాలు మొదలు పెట్టారనే ప్రచారం జరుగుతోంది. గూడు లేని నిరుపేదలు పట్టణంలోని సర్వే నం.170లో గుడిసెలు వేసుకోవడం, సిమెంటు ఇటుకలతో నిర్మాణాలు చేపట్టి అందులోనే నివసిస్తున్నా.. రెవెన్యూ అధికారులు కనికరించడం లేదు.



తరచూ ఆయా నిర్మాణాలను జేసీబీలతో కూల్చివేస్తున్నారు. ఏమైనా అంటే ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలని సమాధానమిస్తున్నారు. అదే పెద్దలు నిర్మాణాలు చేపడితే అటువైపు చూడకపోవడంతో అధికారుల తీరుపై అనుమానాలకు పెంచుతోంది. గత మూడు రోజులుగా దుర్గానగర్ కాలనీలో నిర్మాణాలు చేపడుతున్నా అటువైపు కనీసం కన్నెత్తిచూడడం లేదు. కొందరు ఫిర్యాదుచేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. పరోక్షంగా అధికారులే ఆక్రమణలను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు మొదలయ్యాయి. నిర్మాణాలు పూర్తయ్యాక ఇంటి నంబర్లు తీసుకొని అక్కడ శాశ్వతంగా పాగా వేయొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై మావల ఆర్ఐ హన్మంత్‌రావు మాట్లాడుతూ.. దుర్గానగర్‌లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని పేర్కొన్నారు. ప్రస్తుతం పనులు ఆపించామన్నారు. అయినా అక్కడ పనులు నిరంతరంగా సాగుతున్నాయని ప్రశ్నించగా.. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందని, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు.

# మట్టి కల్లం.. పట్టణానికి దూరం

జగిత్యాల:జగిత్యాల వ్యవసాయ మార్కెట్యార్డు పరిధిలో దినుసుల అమ్మకాలకు ఇబ్బందులు తలెత్తుతు న్నాయి. ఇప్పట్నుంచి వేసవి ముగిసేవరకు పసుపు, మక్కలు, కందులు, ఇతర పంట ఉత్పత్తులను రైతులు పెద్దఎత్తున విక్రయించనుండగా ఇందుకు అనుగుణంగా సదుపాయాలను కల్పించాల్సి ఉంది. జగిత్యాల పట్టణం బీటుబజార్ పాత యార్డులోని మొత్తం 5.20 ఎకరాల స్థలంలో 2 ఎకరాల్లో గోదాములు, కార్యాలయం, రైతు విశ్రాంతి భవనం, ఏడీఏ కార్యాలయం, భూసార పరీక్ష కేంద్రం, ఈనామ్ భవనం తదితర నిర్మాణాలుండగా మిగిలిన స్థలంలో దినుసుల క్రయవిక్రయాలు చేపట్టేవారు. కాగా ఇందులోనుంచి 2 ఎకరాల స్థలాన్ని సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెటుకు ఇవ్వటంతో దినుసుల కల్లాలకు స్థలం ఇరుగ్గామారింది. ప్రస్తుతం మిగిలిఉన్న కొంత స్థలంలోనే దినుసులను కొంటున్నా మార్కెట్ కార్యాలయాన్ని మాత్రం దాదాపు 4 కిలోమీటర్ల దూరంలోని చల్‌గల్ దినుసుల యార్డుకు తరలించారు. పాలకమండలి సభ్యులు, అధికారులు ఓచోట, క్రయవిక్రయాలు మరోచోట అన్నచందంగా మారింది. ఇదే తరుణంలో చల్‌గల్ దినుసుల బీటులోనూ పూర్తిస్థాయి క్రయవిక్రయాలు జరిపే పరిస్థితుల్లేవు. వాలంతరి ప్రదర్శన క్షేత్రంనుంచి గతంలో తీసుకున్న 20 ఎకరాల్లో 10 ఎకరాల స్థలాన్ని మామిడి మండీకి కేటాయించారు. దినుసుల బీటుకు ఇచ్చిన 5 ఎకరాల స్థలంలోనే 15 వేల టన్నుల సామర్థ్యంగల 4 భారీ గోదాములను, ఒక రైపెనింగ్ ఛాంబర్, కార్యాలయ భవనం, ధర్మకాంటా, 4 వేయింగ్‌షెడ్లు తదితర నిర్మాణాలు చేపట్టారు. మిగిలిన 5 ఎకరాల భూమిలోనూ సిమెంటు గచ్చు లేనందున కందులు, పెసలు, మక్కలు, నువ్వులు తదితర దినుసులను కుప్పలుగా పోసి



విక్రయించటం సాధ్యపడటంలేదు. పట్టణానికి దూరంగా ఉండటం విలువైన దినుసుల రక్షణ సమస్యగా మారింది. రైతులు, అడ్తీ ఖరీదుదారులు, మిల్లర్లు, చాట సడెం కూలీలు, దడువాయిలు, హమాలీలు చల్‌గల్‌కు వెళ్లి పొద్దంతా ఉండి క్రయవిక్రయాలు, తూకం చేపట్టాలంటే ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఈ నేపథ్యంలో చల్‌గల్ యార్డులో రైతు విశ్రాంతి భవనంతో పాటుగా ఇతరత్రా భవనాలను నిర్మించాల్సి ఉంది. మరోవైపు వాలంతరి ప్రదర్శన క్షేత్రం నుంచి ఇటీవల మరో 10 ఎకరాల స్థలాన్ని బీటుకు తీసుకున్నా ఈ స్థలం కూడా మామిడి మండీకే వెళ్లటంతో కేవలం 5 ఎకరాల్లోని ఖాళీ స్థలమే రైతులకు దినుసుల విక్రయ అవకాశంగా ఉంది. మరోవైపు దినుసుల బీటును చల్‌గల్‌లో నిర్వహిస్తే ప్యాక్స్ ఆధ్వర్యంలోని చల్‌గల్ ధాన్యం సేకరణ కేంద్రానికి మరో స్థలాన్ని సమకూర్చుకోవాల్సి ఉంటుంది. జగిత్యాల మార్కెట్‌కు రూ.కోటి నిధులు మంజూరుకాగా దినుసుల బీటులో సిమెంటు గచ్చు తదితరాలను చేపడతాం. ప్రస్తుతం పాతయార్డులో సేకరణ జరుపుతున్నా చల్‌గల్‌లో పూర్తిస్థాయి అభివృద్ధి పనులను చేపట్టాక బీటును తరలిస్తాం.

# నాబార్డు రుణప్రణాళిక ఖరారు

జగిత్యాల : జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు(నాబార్డు) ద్వారా జగిత్యాల జిల్లాలో 2023-24 సంవత్సరంలో అమలుచేసే వార్షిక రుణప్రణాళికను అధికారులు ఖరారు చేశారు. జిల్లాకు 2021-22 ఆర్థిక సంవత్సరంలో రూ.3,566 కోట్లను, 2022-23లో రూ.4,470 కోట్లను ఇవ్వగా ఈ సంవత్సరం రూ.4,948 కోట్లను కేటాయించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక భాగంగా వానాకాలం, యాసంగిల్లో రైతులకు పంటరుణాలు, అనుబంధ టర్మ్‌రుణాలుగా ఇవ్వనున్నారు. భూముల అభివృద్ధి, నీటిపారుదల సౌకర్యాల కల్పన, యంత్రాల కొనుగోలు, వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన, పా డిగేదెలు, కోళ్లు, గొర్రెలు, మేకలు, చేపల పెంపకానికి కూడా రాయితీలతో కూడిన రుణాలను అందించనున్నారు. పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సాయం అందించనున్నారు. వ్యవసాయరంగం తదుపరి మధ్య, చిన్నతరహా పరిశ్రమలకు, గృహాలు, విద్యారుణాలు, సంప్రదాయేతర ఇంధన వనరులు, ఇతర సామాజిక వనరుల కల్పనకు నిధులను కేటాయించారు. ఇటీవల యాంత్రీకరణ, ఉద్యానశాఖ పథకాలకు ఆశించినట్లు రుణమంజూరీ లేకపోగా నాబార్డు కేటాయించిన ప్రకారం జిల్లాలోని ఆయా శాఖలద్వారా లబ్ధిదారుకు రాయితీలు పంపిణీచేసేలా



అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాబార్డు ద్వారా లక్ష్యాన్ని దాటి రాయితీ రుణాలను అందించేలా చర్యలు తీసుకుంటాం. అన్ని శాఖల అధికారుల సహకారంతో బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు రాయితీలు, ఇతరత్రా రుణాలను చేరవేస్తాం.

# సత్ఫలితాలిస్తున్న అభివృద్ధి పనులు



సారంగాపూర్:అడవుల అభివృద్ధికి కొన్నేళ్లుగా అటవీశాఖ చేపడుతున్న పనులు సత్ఫలితాలిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా హరితహారంలో భాగంగా మొక్కలను నాటడమే కాకుండా భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీని ద్వారా జిల్లాలో 22.94 శాతం ఉన్న అడవులు గతేడాది 3.64 శాతం పెరిగినట్లు అటవీ అధికారుల పేర్కొంటున్నారు. దీనికి తోడు ఇప్పటికే ఉన్న సహజ సిద్ధ అడవులను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేశారు. జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కొడిమ్యాల, మెట్‌పల్లి, రాయికల్‌లో అటవీ శాఖ రేంజ్‌లు ఉన్నాయి. రూ.6.50 కోట్లతో కంపా నిధులతో పలు ప్రత్యేక పనులు నిర్వహిస్తుండడంతో అడవుల్లో జలకళతోపాటు పచ్చని చెట్లు ఎదుగుతున్నాయి. ఈ ఏడాది అటవీ పునరుద్ధరణ కింద 1550 హెక్టార్లలో పనులు చేపడుతుండగా, మరిన్ని పనులు చేపట్టేందుకు అధికారులు దృష్టి సారించారు. జిల్లాలోని అయిదు రేంజ్ పరిధిలలో ఏటా మొక్కలను పెంచుతుండగా గతేడాది దాదాపు 600 హెక్టార్లలో అటవీ శాఖ అధికారులు మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 350 హెక్టార్లలో ఈ ఆర్థిక సంవత్సరం మొక్కలను నాటగా వచ్చే ఏడాదికి 250 హెక్టార్లలో మొక్కలను నాటేందుకు సిద్ధం చేస్తున్నారు. అటవీ సరిహద్దు కోసం ఏర్పాటు చేసిన కాంటూర్ కందకాల చుట్టూ వెదురు, గచ్చకాయలు పెంచుతున్నారు. అటవీ ప్రాంతాల్లో అటవీ పునరుద్ధరణ కింద 1550 హెక్టార్లలో మొక్కలను నాటడమే కాకుండా, చెట్ల మధ్య ఉన్న ఖాళీ ప్రాంతాల్లో చిన్న చిన్న మొక్కలు పెరిగేందుకు చర్యలు చేపట్టారు. ఉన్న మొక్కకు చుట్టూ ఇతర పనికి రాని మొక్కలను తొలగించి ఏపుగా పెరిగేలా చేశారు. అంతేకాకుండా ఇప్పటికే వృక్షాలుగా ఉన్న చెట్లకు పక్కనే కొమ్మలు, ఇతర తీగ జాతులు అల్లుకుని ఉంటే వాటిని తొలగించారు. వీటిని తొలగించడం ద్వారా వృక్షాలు నిటారుగా పెరగడమే కాకుండా పోషక విలువలు ఎక్కువగా అందడంతో ఏపుగా పెరుగనున్నాయని అధికారులు భావిస్తున్నారు.

# రహదారిపై సంత.. రాకపోకలకు చింత

చొప్పదండి:పురపాలక సంఘం పరిధిలో వారసంత రహదారిపై ఏర్పాటు చేస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో ప్రతి జరిగే వారసంత ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిర్వహిస్తుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పురపాలక సంఘం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పోలీస్‌ఠాణా, తహసీల్దార్, మండల పరిషత్ తదితర ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ఇదే రహదారికి ఆనుకొని ఆసుపత్రి ఉండడంతో 108 వాహనం రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సంత స్థలం తక్కువగా ఉండడంతో చాలామంది వ్యాపారులు రాష్ట్ర రహదారిపై దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వాహనాలను రోడ్డుపై నిలుపుతున్నారు. పురపాలక సంఘానికి ఏటా సుమారు రూ.10 లక్షల వరకు తైబజార్ వేలం ద్వారా ఆదాయం సమకూరుతుంది. ఈ ఏడాది వేలంలో ఎవరూ పాల్గొనకపోవడంతో పురపాలక సంఘం సిబ్బంది ప్రతి వారం వ్యాపారుల నుంచి రుసుము వసూలు చేస్తున్నారు. ప్రతి నిర్వహించే గొర్రెలు, మేకల సంతలో సైతం వారే రుసుము వసూలు చేస్తున్నారు. సంత ద్వారా ఆదాయం వస్తున్నా తాగునీటి వసతులు కల్పించకపోవడంపై వ్యాపారులు, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు కావాల్సిన టెంట్, ఇతర సామగ్రి కూడా సమకూర్చలేకపోతున్నారు. రాత్రిపూట వెలుతురు



కూడా లేకపోవడంతో చీకట్లోనే కూరగాయలు అమ్మాల్సి వస్తోంది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. మంత్రి కేటీఆర్ ప్రారంభించి ఏడాది గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదు. ఇప్పటికే షెడ్లు నిర్మించినప్పటికీ వ్యాపారులు కూరగాయలు అమ్ముకునేందుకు కావాల్సిన దుకాణాలు నిర్మించేందుకు గుత్తేదారు మీనమేషాలు లెక్కిస్తూ కాలయాపన చేస్తున్నారునిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా పాలనా ధికారి కర్ణన్ పలుమార్లు సందర్శించి హెచ్చరించినా మార్పు రావడంలేదు. ఈ నిర్మాణం పూర్తయితే తెలంగాణ చౌరస్తాలో రోడ్డుపై రోజూ కూరగాయలు విక్రయాలు చేసుకునే వారికి ఉపయుక్తంగా ఉండనుంది.

# పంచాయతీ కార్యాలయానికి తాళం

పామర్రు: విధుల్లో పాల్గొనేందుకు వచ్చిన సిబ్బందికి చేదు అనుభవం ఎదురైంది. పంచాయతీ కార్యాలయానికి తాళాలు వేసి ఉండడంతో సిబ్బంది బయటే పడిగాపులు కాయాల్సి వచ్చింది. పామర్రు మండలం జమీగొ ల్వేపల్లిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే. గ్రామ సచివాలయానికి పక్కా భవనం లేకపోవడంతో పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో పనిచేసే గుమస్తా రోజూ ఉదయం సిబ్బంది వచ్చే సమయానికి తాళాలు తీయడం, సాయంత్రం తాళాలు వేయడం వంటివి చేస్తుంటాడు. సిబ్బంది వచ్చేసరికి కార్యాలయానికి తాళాలు వేసి ఉన్నాయి. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ జన్మదినం కావడంతో ఆ సమయంలో వేడుకలు నిర్వహించేందుకు స్థానిక వైకాపా సీనియర్ నాయకుడు వల్లభనేని బుల్లియ్య పలువురు పార్టీ కార్యకర్తలతో కలిసి కార్యాలయానికి వచ్చారు. అక్కడి పరిస్థితిని గమనించి తాళాలు తీసుకురమ్మని గుమస్తా వద్దకు తన మనుషులను పంపారు. వారు గుమస్తా వద్దకు వెళ్లి తాళాలు అడగ్గా సర్పంచి వద్ద ఉన్నాయని బదులిచ్చినట్లు వైకాపా నాయకుడు తెలిపారు. విషయాన్ని పంచాయతీ కార్యాదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది.



ఎంపీడీవో వై.రామకృష్ణ అనుమతితో 11.30 గంటల సమయంలో పంచాయతీ ఈవో కార్యాల య తాళాలు పగలగొట్టించడంతో సిబ్బంది ఆలస్యంగా విధులకు హాజరయ్యారు. ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు నిర్వహించకుండా ఉండేందుకు గ్రామ ప్రథమ పౌరురాలు ఈ చర్యకు ఒడిగట్టారని వైకాపా నాయకుడు ఆరోపించారు. ఉదయం ముందుగా రావాలని గుమస్తాకు ఆదివారం సాయంత్రమే సమాచారం ఇచ్చామని.. దురుద్దేశంతో అతడ్ని అడ్డుకున్నారన్నారు. దీనిపై సర్పంచి రాయవరపు శాంతకుమారి స్పందిస్తూ ఈ విషయంలో తనకు సంబంధం లేదని.. వైకాపా నాయకుడు చేసిన ఆరోపణని ఖండించారు.

# రేషన్ డీలర్ల కమీషన్ ఇంకెప్పుడిస్తారు?



హుజూరాబాద్:లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేసినా డీలర్లకు మాత్రం రెండు నెలలుగా కమీషన్ సొమ్ము అందడం లేదు. దీంతో రేషన్ దుకాణాల నిర్వహణ, అద్దె, హమాలీ, ఇతర ఖర్చుల భారం డీలర్లపైనే పడుతోంది. అసలే అరకొర కమీషన్.. ఆపై సకాలంలో చెల్లించకపోతే తమ పరిస్థితి ఏంటని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఒక నెల కమీషన్ మరో నెలలో వచ్చేదని.. కానీ డిసెంబర్, జనవరి మాసాలకు సంబంధించిన కమీషన్ సొమ్ము ఇంతవరకూ అందకపోవడంతో అప్పులు చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో 1,964 మంది రేషన్ డీలర్లు ఉన్నారు. కార్డుల ఆధారంగా ఒక్కో డీలరు 30 నుంచి 100 క్వింటాళ్ల పైగానే బియ్యం పంపిణీ చేస్తున్నారు. వీరికి ప్రభుత్వం కమీషన్ రూపేణా క్వింటాకు రూ.70 చొప్పున చెల్లిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి గత డిసెంబర్‌లో కోటా కేటాయించగా కార్డుదారుల్లోని ఒక్కో సభ్యుడికి 10 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసింది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్‌లో కేటాయించిన కోటా ప్రకారం 29,564.94 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేశారు. దీనికి సంబంధించి రూ.20.69 కోట్ల కమీషన్‌ను డీలర్లకు చెల్లించాల్సి ఉంది. జనవరిలో కేంద్ర ప్రభుత్వం మాత్రమే కోటా కేటాయించగా ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 15,403.01 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేశారు. ఇందుకు సంబంధించి రూ.10.79 కోట్ల కమీషన్ డీలర్లకు అందాల్సి ఉంది. మొత్తంగా రెండు నెలలు కలిపితే రూ.31.48 కోట్ల సొమ్ము డీలర్లకు చెల్లించాల్సి ఉంది. రెండు నెలల కమీషన్ అందకపోవడంతో ఇంటి అద్దె, హమాలీ ఛార్జీలు, ఇంటర్నెట్ రీఛార్జి, కరెంటు బిల్లుతో సహా మొత్తంగా ప్రతీనెలా రూ.5 వేలకు పైగానే ఖర్చు అవుతుందని, ఈ భారం తాము మోయలేకపోతున్నామని డీలర్లు వాపోతున్నారు. ఇలాగైతే రేషన్ దుకాణాల నిర్వహణ, కుటుంబ పోషణ ఎలా అని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. నవంబర్ నెల వరకు జిల్లా పౌరసరఫరాల శాఖ నుంచే డీలర్లకు కమీషన్ అందేదని, డిసెంబర్ నుంచి కమిషనర్ కార్యాలయం నుంచే అందేలా ఏర్పాట్లు చేయడంతో కొంత ఆలస్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. కానీ ప్రతీనెలా ఏప డీలర్‌కు ఎంత కోటా వెళ్లింది,

# 'గిరి' సబ్బుకు ముడి సరకు కష్టాలు



నిర్మల్: గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేయూతనిస్తోంది. తెలంగాణ గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో తేనె శుద్ధి, సబ్బుల పరిశ్రమలు ఏర్పాటు చేశారు. ఇక్కడ శుద్ధి చేసిన తేనెను రాష్ట్రం, దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎగు మతి చేస్తుండగా.. సబ్బుల తయారీకి అవసరమైన ముడి సరకు లేక రాష్ట్రంలోని ఆశ్రమ, గిరిజన గురుకులాలకు సరఫరా నిలిచిపోయింది. సబ్బుల తయారీకి ముబయి, బెంగళూరు, తమిళనాడు, దిల్లీ, తదితర రాష్ట్రాల నుంచి అవసరమైన ముడిసరకు దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. ఈ సరకు నిల్వలు సరిగా చూసుకోకపోవడం, సరైన సమయంలో దిగుమతి చేసుకునేందుకు ఆర్డర్ పెట్టకపోవడంతో నెల రోజుల నుంచి సబ్బుల తయారీ ప్రక్రియ నిలిచింది. దీంతో రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహిస్తున్న 584 ఆశ్రమ, గురుకుల విద్యాలయాల వసతి గృహాల్లో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు అభ్యసిస్తున్న దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థులకు రెండో విడతలో అవసరమైన సబ్బులు సరఫరా చేయకకపోవడంతో సంబంధిత ఏజెన్సీలు ఇతర సబ్బులు కొనుగోలు చేసి ఆశ్రమ, గురుకుల విద్యాలయాల వసతి గృహాలకు పంపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ (జీసీసీ) ఆధ్వర్యంలో రూ. కోటితో సబ్బుల పరిశ్రమ ఏర్పాటుచేయడానికి నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీనగర్‌లో గోదాం నిర్మించారు. మిగతా రూ. 60 లక్షలతో సబ్బుల తయారీకి అవసరమైన యంత్రాలు తీసుకొచ్చారు. ఇందులో పనిచేసే సిబ్బంది, టెక్నీషియన్లుగా గిరిజనులను నియమించి హైదరాబాద్‌కు చెందిన నిపుణులతో శిక్షణ ఇప్పించారు. ప్రకృతి సహజసిద్ధమైన ముడి సరకు సబ్బుల తయారీలో ఉపయోగించారు. మామూలు సబ్బులలో టోటల్ ఫ్యాటీ మ్యాటర్ (టీఎఫ్ఎం) 68 నుంచి 76 శాతం ఉంటుంది. వీరు తయారు చేసిన వాటిలో టీఎఫ్ఎం 78 కలిగి ఉంది. 'గిరి' బ్రాండ్ పేరుతో 150 గ్రాములతో ఒక్కో సబ్బును తయారు చేశారు.

## ఇరువర్గాల పోరు.. మురుగుతో బేజారు

అనంతపురం:అనంతపురం గ్రామీణం ఉప్పరపల్లి గ్రామంలో ఇరువర్గాల పోరులో మురుగుకాలువ సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలోని బీసీ కాలనీలో సుమారు 500 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఈ కాలనీలోని ఇళ్లనుంచి వచ్చే మురుగు పసలూరు గ్రామానికి వెళ్లే దారిలోని మట్టికాలువ ద్వారా కొందరు వైకాపాకు చెందిన వారి పొలాల నుంచి వెళ్లేది. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగాయని, పంట పొలాలు నాశనమవుతున్నాయని.. కాలువలో మట్టి వేసి

మురుగు రాకుండా వీరు అడ్డుకట్ట వేశారు. వైకాపాకు చెందిన వారి ఇళ్లనుంచి వచ్చే మురుగు బీసీ కాలనీలోని కాలువ ద్వారా వెళ్తుంది. దీంతో ఆ కాలనీవాసులు అటువైపు నుంచి మురుగు రాకుండా కాలువలో మట్టి వేశారు. ఇరువర్గాల పోరులో కాలనీలో దుర్గంధం నెలకొంది. ఇటీవల గ్రామస్థులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహసీల్దారు శ్రీధర్‌మూర్తి వెళ్లి పసులూరుకు వెళ్లే దారిలో కాలువలో వేసిన మట్టిని తొలగించారు. పొలాల యజమానులు కోర్టు నుంచి స్టే తెచ్చుకుని, కాలువల్లో మట్టివేశారని గ్రామస్థులు తెలిపారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**